WWW.EPAPER.MAHADAILY.COM
మహా పత్రిక
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
25-12-2025



## నాణ్యమైన మానవ వనరులతో రాష్ట్ర అభివృద్ధి

నాణ్యమైన మానవ వనరులతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్య, సంక్షేమ శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి సమీక్షించారు.

# ఘోర విషాదం

- విద్యార్థి ప్రాణం తీసిన పెన్సిల్!
- నాయకన్‌గూడెంలో విషాద ఛాయలు

ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలోని నాయకన్‌గూడెంలో బుధవారం నాడు అత్యంత హృదయవిదారక సంఘటన చోటుచేసుకుంది. అప్పటివరకు తోటి విద్యార్థులతో కలిసి ఆటపాటలతో గడిపిన ఆ చిన్నారి, తాను రాసుకునేందుకు తెచ్చుకున్న పెన్సిల్ కారణంగానే ప్రాణాలు కోల్పోవడంతో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. తల్లిదండ్రుల రోదనలు మిన్నంటగా, ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.వివరాల్లోకి వెళ్తే.. నాయకన్‌గూడెంలోని ఒక ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి, బుధవారం ఉదయం ఎప్పటిలాగే ఉత్సాహంగా బడికి వెళ్లాడు. తరగతి గదిలో పాఠాలు వింటూ, రాసుకునే క్రమంలో తను తెచ్చుకున్న పెన్సిల్ ప్రమాదవశాత్తు ఆ విద్యార్థి ప్రాణాలను హరించింది.

కూసుమంచి, మహా





## మీకు కష్టం వస్తే మీ ముందు ఉంటా

మీకు కష్టం వస్తే ఒక్క ఫోన్ కొట్టండి మీ ముందు ఉంటా అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆ పార్టీ కార్యకర్తలకు ధైర్యం నూరిపోశారు. 6



## కాంగ్రెస్‌లో ఉంటూనే ద్రోహం 6

మణుగూరు మండలం సమితి సింగారం గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీలోనే ఉండి కొందరు నేతలు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డారని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు తీవ్రంగా మండిపడ్డారు.



3

## యేసు బోధనలు స్ఫూర్తి దాయకం

### పసుపులేటి నాగేశ్వరరావు

యేసు క్రీస్తు బోధనలు విద్యార్థుల చదువు, ప్రవర్తన, జీవిత లక్ష్యాలను తీర్చిదిద్దడంలో సహాయపడతాయనీ విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు అన్నారు.



5

## అట్రాసిటీ కేసుల్లో న్యాయం చేయాలి

### కలెక్టర్ జితేష్ పాటిల్

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు వీలైనంత త్వరగా న్యాయం అందించడం ప్రభుత్వ ప్రాధాన్యత అని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ స్పష్టం చేశారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.

3



## వాజ్‌పేయి శత జయంతిని నిర్వహించాలి

### నెల్లూరి కోటేశ్వరరావు

భారత మాజీ ప్రధాని, భారత రత్న అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాలను ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించుకోవాలని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

మహా పత్రిక
ANN తెలుగు

## జీవాలకు నట్టల మందును తాగించిన మండల వైద్యాధికారి



**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలంలోని జక్కేపల్లి, పెరిక సింగారం, జుజ్జుల రావుపేట గ్రామాల్లో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులను మండల వైద్యాధికారి డాక్టర్ నీలకాంత్ త్రాగించడం జరిగింది. మూడు గ్రామాల్లో ఉన్న 5707 గొర్రెలకు, 969 మేకలకు నట్టల మ్రందు త్రాగించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జుజ్జులరావుపేట గ్రామ సర్పంచ్ దాట్ల సతీష్ పాల్గొన్నారు. జక్కేపల్లి జేఈఓ కె స్వరూప, మల్లాయిగూడెం జీఎంసీ బి. భాస్కర్రెడ్డి, పాలేరు ఎల్ఎస్ఏ పి శ్రీనివాసరావు, ఎ స్వరూప, ఎండీ. హమీద్ పాషా,కె లక్ష్మారెడ్డి, పాల్గొన్నారు.

## పాలకులతో సమన్వయం చేసుకుని ముందుకు సాగాలి



**నేలకొండపల్లి, మహా:** కొత్తగా ఎన్నికైన పాలకులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని నేలకొండపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి యం.యర్రయ్య సూచించారు. మండల పరిషత్ కార్యాలయం లో, బుధవారం పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులతో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... గ్రామాల అభివృద్ధి కోసం నూతన సర్పంచ్లతో కలిసి ముందుకు సాగాలని సూచించారు. సోమవారం పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్లతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు అంతా వ్యయ ఖర్చులు వివరాలు ఇవ్వాలని కోరారు. లేని పక్షంలో గెలిచిన వారి పదవి కోల్పోయే అవకాశం ఉందని అన్నారు. అదే విధంగా ఓడిన అభ్యర్థులు మూడేళ్ల పాటు పోటీ చేసే అవకాశం లేకుండా పోతుందని అన్నారు. మండలం లోని 300 వార్డులకు గాను పోటీ చేసిన 578 మంది అభ్యర్థులు, 32 గ్రామ పంచాయతీలకు గాను, 75 మంది సర్పంచ్ అభ్యర్థులు ఖర్చుల వివరాలు ఇవ్వాలని కోరారు. అవసరమైతే వారికి నోటీసులు ఇచ్చి వివరాలు తీసుకోవాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకంలో మారిన కొత్త నిబంధనల పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కొత్తగా ఏర్పాటు చేసిన నర్సరీ లలో పనులు పూర్తి చేయాలని సూచించారు. ప్రతీ పంచాయతీ నూరు శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల పంచాయతీ "అధికారి సి.హెచ్.శివ, ఈజీఎస్ ఏపీవో సునీత, ఈసీ శేషగిరి, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## నట్టల నివారణతో జీవాల్లో ఎదుగుదల



**నేలకొండపల్లి, మహా:** నట్టల నివారణతో జీవాల్లో ఎదుగుదల ఉంటుంది అని చెరువుమాధారం పశు వైద్యాధికారి డాక్టర్ సాహిత్య అన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందించే నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం బుధవారం మండలంలోని భైరవునిపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుండపనేని లక్ష్మణరావు పాల్గొని జీవాలకు నట్టల మందును అందించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ డాక్టర్ తాటి రామారావు, గొర్రెల మేకల పెంపకదారుల సంఘం గ్రామ అధ్యక్షుడు మల్లెబోయిన ఉపేందర్, మాజీ సర్పంచ్ కనకబండి సీతారాములు, మాజీ ఎంపీటీసీ నూక చిన్న నాగయ్య, గ్రామ పెద్దలు గొళ్ళ శ్రీనివాస్ రావు,మల్లెబోయిన శ్రీనివాస్ రావు, గండు సైదులు, గోపాలమిత్రులు వెనేపల్లి వేంకటేశ్వరరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాయంకు ఘన సన్మానం



**మణుగూరు, మహా :** మణుగూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధుల అభినందన సభలో పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లును తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలని, ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేలా బాధ్యతగా వ్యవహరించాలని కర్తవ్య బోధన చేశారు. ప్రజల సమస్యల పరిష్కారంలో సమిష్టి కృషి అవసరమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సమితి సింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పిరినాకి నవీన్, శివ సైదులు పాల్గొన్నారు.

# నాణ్యమైన మానవ వనరులతో రాష్ట్ర అభివృద్ధి

- మంచి ఆహారం, మెరుగైన విద్య ప్రతి విద్యార్థికి అందించాలి
- గురుకులాలను జిల్లా అధికారులు రెగ్యులర్ గా తనిఖీలు చేయాలి
- ఇందిరా గిరి జల వికాసం క్రింద ప్రతిపాదనలు తయారు చేయాలి
- ఎవ్రీ చైల్డ్ రీడ్ కార్యక్రమం ద్వారా మంచి ఫలితాలు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు




**ఖమ్మం, మహా:** నాణ్యమైన మానవ వనరులతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్య, సంక్షేమ శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాబోయే విద్యా సంవత్సరం నాటికి మధిర నియోజకవర్గ పరిధిలో చేపట్టిన 3 మోడల్ పాఠశాలల అభివృద్ధి పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులో తీసుకునీ రావాలని అన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన పాఠశాలలను అభివృద్ధి చేయడంలో ఏదైనా ఇబ్బందులు ఎదురైతే మరొక పాఠశాలను వెంటనే ఎంపిక చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. ఆంగ్లం, మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టు లలో అత్యున్నతమైన బోధన చేసే టీచర్లను గుర్తించి వారి ద్వారా ఆన్ లైన్ పద్ధతిలో 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. జిల్లాలో చేపట్టిన యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణ పనులు వచ్చే విద్యాసంవత్సరం నాటికి అందుబాటు లోకి తీసుకుని రావాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. జనవరి 15 లోపు ఇంటర్ విద్యా సంస్థల మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని, జిల్లాలో నూతనంగా మంజూరైన 5 జూనియర్ కళాశాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. గురుకులాలకు సంబంధించి డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు ప్రభుత్వం రెగ్యులర్ గా విడుదల చేస్తుందని, పిల్లలకు నాణ్యమైన ఆహారం అందేలా చూడాలని అన్నారు.గురుకులాలో ఉన్న పిల్లలను సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు నెలకు ఒకసారి విజిట్ చేసి విద్యార్థులకు హెల్త్ కార్డు తయారు చేయాలని అన్నారు. పిల్లలు కొంచెం అనారోగ్యం బారిన పడిన వెంటనే అవసరమైన చికిత్స అందించాలని ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని అన్నారు.

# సీఎం రేవంత్ భారీ నజరానా

**ఖమ్మం బ్యూరో, మహా:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ప్రకటించిన 'స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్' వరంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలు ఆర్థికంగా బలోపేతం కానున్నాయి. చిన్న పంచాయతీలకు రూ. 5 లక్షలు, పెద్ద పంచాయతీలకు రూ. 10 లక్షలు కేటాయిస్తామన్న ప్రభుత్వ నిర్ణయం, ఖమ్మం , భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని సుమారు 1,060 గ్రామ పంచాయతీలకు కొత్త ఊపిరి పోయనుంది. ఈ నిధుల రాకతో జిల్లాలోని మారుమూల ఏజెన్సీ గ్రామాల నుంచి మొదలుకొని పట్టణాలకు ఆనుకుని ఉన్న మేజర్ పంచాయతీల వరకు అభివృద్ధి పనులు వేగవంతం అయ్యే అవకాశం ఉంది.తాజా అధికారిక గణాంకాలను పరిశీలిస్తే, విడిపోయిన తర్వాత కూడా ఉమ్మడి ఖమ్మం జిల్లా పంచాయతీల సంఖ్య పరంగా రాష్ట్రంలోనే కీలక స్థానంలో ఉంది. ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో సుమారు 589 గ్రామ పంచాయతీలు ఉండగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 471కి పైగా గ్రామ పంచాయతీలు ఉన్నాయి. అంటే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తం 1,060కి పైగా పంచాయతీలు ఈ పథకం పరిధిలోకి రానున్నాయి. వీటిలో అత్యధిక శాతం అంటే దాదాపు 95 శాతం గ్రామాలు చిన్న పంచాయతీల జాబితాలోకే వస్తాయి. జనాభా ప్రాతిపదికన చూస్తే, ఖమ్మం రూరల్, సత్తుపల్లి, ఇల్లందు వంటి ప్రాంతాల్లోని కొన్ని మేజర్ పంచాయతీలు మినహాయిస్తే, మిగిలినవన్నీ రూ. 5 లక్షల నిధుల పరిధిలోకి వచ్చేవే.ఈ లెక్కన చూస్తే, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు దాదాపు రూ. 50 కోట్ల నుండి రూ. 55 కోట్ల వరకు నిధులు కేవలం మౌలిక వసతుల కల్పన కోసమే విడుదలయ్యే అవకాశం ఉంది. ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గిరిజన ప్రాంతాలైన చర్ల, దుమ్ముగూడెం, గుండాల వంటి మారుమూల మండలాల్లోని పంచాయతీలకు ఈ నిధులు ఎంతో ఉపయుక్తంగా మారనున్నాయి. అక్కడ డ్రైనేజీ వ్యవస్థలు, తాగునీటి సౌకర్యాలు మెరుగుపరచడానికి ఈ ఆర్థిక సాయం దోహదపడుతుంది. అలాగే ఖమ్మం జిల్లాలోని పాలేరు, మధిర, వైరా నియోజకవర్గాల్లోని గ్రామాల్లో సిమెంట్ రోడ్ల ప్యాచ్ వర్కులు, వీధి దీపాల నిర్వహణ వంటి పెండింగ్ పనులు పూర్తి చేయడానికి సర్పంచ్‌లకు వెసులుబాటు కలగనుంది.గత కొన్నేళ్లుగా నిధుల కొరతతో సతమతమవుతున్న ఇక్కడి సర్పంచ్‌లకు సీఎం ప్రకటన పెద్ద ఊరటనిచ్చింది. జిల్లాలోని సుమారు 10 వేలకు పైగా వార్డు సభ్యులు, సర్పంచ్‌లు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నారు. నిధులు నేరుగా పంచాయతీ ఖాతాల్లో పడనుండటంతో, అధికారుల అనుమతుల కోసం జిల్లా కేంద్రాల చుట్టూ తిరిగే అవస్థలు తప్పుతాయని స్థానిక ప్రజాప్రతినిధులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

Follow: @ANNTELUGU
25-12-2025
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# యేసు బోధనలు స్ఫూర్తి దాయకం

## విశ్వశాంతిలో ముందస్తు క్రీస్తు జన్మదిన వేడుకలు





**సత్తుపల్లి, మహా:** యేసు క్రీస్తు బోధనలు విద్యార్థుల చదువు, ప్రవర్తన, జీవిత లక్ష్యాలను తీర్చిదిద్దడంలో సహాయపడతాయనీ విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు అన్నారు. బుధవారం విశ్వశాంతి లో ముందస్తు క్రిస్టమస్ వేడుకలు జరిగాయి. క్రీస్తు ఖ్యాతిని గుర్తు చేసే గీతాలకు నృత్యాలు చేశారు. కేకు కట్ చేసి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఈ బోధనలు అలవర్చుకుంటే విద్యార్థులు స్నేహితులతో, ఉపాధ్యాయులతో సౌహార్దంగా ఉండడం నేర్చు కుంటారు. ప్రేమ, దయ, సేవాభావం,క్షమ గుణం వలన కోపం, ద్వేషం తగ్గి మంచి మనసు కలుగుతుందన్నారు. విద్యార్థులు అహం కారం లేకుండా వినయం, సహాయం చేయడం,ఆత్మవిశ్వాసం, ధైర్య సాహసం, క్రమశిక్షణ, ఇతరులను గౌరవించడం అలవర్చు కోవాలని సూచించారు. మంచి జీవన మార్గం, మంచి ఆలోచనలు అలవరచుకున్నవారు మంచి పౌరులుగా ఎదుగుతారని అన్నారు.యేసు బోధనలు విద్యార్థుల్లో మంచి వ్యక్తిత్వం, నైతిక విలువలు, ఆత్మవిశ్వాసం పెంచి, వారిని విజయవంతమైన



మానవత్వం గల వ్యక్తులుగా తయారు చేస్తాయని పేర్కొన్నారు. యేసు క్రీస్తు ప్రపంచానికి ప్రేమ, శాంతి, క్షమ అనే గొప్ప విలువలను బోధించారు. “ప్రేమించండి - సేవ చేయండి- క్షమించండి” అన్నది ఆయన జీవిత సందేశం అన్నారు.యేసు బోధించిన ప్రేమ వల్ల మనం ఇతరులను గౌరవించడం నేర్చుకుంటాం. క్షమ వల్ల కోపం, ద్వేషం దూరమవుతాయి. నిజాయితీ వల్ల మన జీవితం వెలుగొందుతుందన్నారు. క్రిస్మస్ ట్రీ, కేక్, స్టార్ ప్రాధాన్యతలను వివరించారు.

# ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరుతో టోకరా



**ఖమ్మం, మహా:** ఆన్‌లైన్‌లో ట్రేడింగ్, పెట్టుబడుల ద్వారా తక్కువ సమయంలోనే అధిక లాభాలు గడించవచ్చని నమ్మబలికి ఓ వ్యక్తి నుంచి సుమారు రూ. 8.38 లక్షలు కాజేసిన కేసులో ఒక నిందితుడిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలానికి చెందిన జర్పుల విజేందర్ అనే వ్యక్తికి సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి, ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో పెట్టుబడి పెడితే భారీ లాభాలు వస్తాయని ఆశ చూపారు. వారి మాటలు నమ్మిన విజేందర్, వారు పంపిన వాట్సాప్ మరియు ట్రేడింగ్ లింకుల ద్వారా విడతల వారీగా దాదాపు 9 లక్షల రూపాయల వరకు పెట్టుబడి పెట్టి మోసపోయారు. మోసపోయానని గ్రహించిన బాధితుడు వెంటనే పోలీసులను ఆశ్రయించారు.బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నగదు బదిలీ అయిన ఖాతాలను పరిశీలించగా, బాధితుడి ఖాతా నుంచి రూ. 12,604 నగదు ఖమ్మం రూరల్ మండలానికి చెందిన హుస్సేన్ అనే వ్యక్తి ఖాతాలోకి వెళ్ళినట్లు గుర్తించారు. దీంతో వెంటనే అప్రమత్తమైన పోలీసులు ఖమ్మం రూరల్ మండల ఏరియాలో నిందితుడు హుస్సేన్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం నిందితుడిని విచారించి, అరెస్టు చేసి ఖమ్మం సైబర్ క్రైమ్ కోర్టులో హాజరుపరిచినట్లు, అక్కడి నుండి రిమాండ్‌కు తరలించినట్లు సీపీ సునీల్ దత్ తెలిపారు.ఈ కేసును ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన సైబర్ క్రైమ్ డి.ఎస్.పి. సిహెచ్.ఆర్.వి. ఫణిందర్, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కొండపర్తి నరేశ్, ఎస్సైలు జి. రంజిత్ కుమార్, ఎం. విజయకుమార్, హెడ్ కానిస్టేబుల్ పి. శ్రీనివాసరావు, కానిస్టేబుల్స్ భాను మూర్తి, కిషన్ రావు, పగడాల శ్రీనివాసరావు, ఇతర సైబర్ క్రైమ్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలు ఆన్‌లైన్ ట్రేడింగ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తు తెలియని లింకుల ద్వారా డబ్బులు పంపవద్దని సీపీ సూచించారు.

# స్వాతి స్కూల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు

**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** పాల్వంచ పట్టణ పరిధిలోని బొల్లోరిగూడెం ఉన్న స్వాతి స్కూల్ లో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకల్లో ముఖ్య అతిథులుగా స్కూల్ కరస్పాం డెంట్ శ్రీనివాస్, ప్రిన్సిపల్ నీలిమా చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పండగను కుటుంబ సభ్యులు సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. అంతేకాకుండా పండుగల విశి ష్టత గురించి క్లుప్తంగా వివరించారు. భవాని, విజయలక్ష్మి, తిరుపతమ్మ, స్వాతి, సుప్రియ, పూజిత, శ్రావణి, శ్యామల, శ్రీను, స్వప్న, కావ్య, సమత పాల్గొన్నారు.





# ఘనంగా ఎంసిఏ స్వాగత వేడుకలు



**ఖమ్మం, మహా:** మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ మొదటి సంవత్సర విద్యార్థుల స్వాగత వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. బుధవారం కళాశాల ఆవరణలో నిర్వహించిన వేడుకలలో విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ ఎం.సి.ఏ. విద్యార్థులు ఇంజనీరింగ్ కు దీటుగా ఉద్యోగ అవకాశాలు పొందుతున్నారని, ఐదు సంవత్సరాలలోనే విద్యను పూర్తిచేయడం ద్వారా జీవితంలో త్వరగా స్థిరపడే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆశించారు. విద్యార్థులు డిగ్రీ అర్హతతో విడుదలయ్యే పోటీ పరీక్షలు, ప్రభుత్వ ఉద్యోగాలను సైతం అందిపుచ్చుకోగలరని ఆశాభావం వ్యక్తం చేసారు.తమ కళాశాలలోని పి.జి. కోర్సులైన ఎం.బి.ఏ., ఎం.సి.ఏ., ఎం.టెక్. లను ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షిస్తామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి తెలిపారు. బి.టెక్. కు అందించినట్లు కోడింగ్, ఆప్టిట్యూడ్ వంటి కోర్సులపై ప్రత్యేకంగా శిక్షణను ఇప్పించి అటు ప్రభుత్వ, ప్రైవేట్, సాఫ్ట్ వేర్ కంపెనీల ప్రవేశపరీక్షలకు సిద్ధం చేస్తునట్లు కళాశాల వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. ఇన్ఫోసిస్, కాగ్నిజెంట్ వంటి దిగ్గజ కంపెనీలకు సైతం తమ విద్యార్థులు పరీక్షలు రాసినట్లు తెలిపారు.బి.టెక్. తో పాటు రెండు సంవత్సరాలుగా తమ పి.జి. కోర్సులను అటానమస్ హోదాలో నిర్వహిస్తున్నామని, విద్యార్థులకు, ఇంటర్న్ షిప్స్, వర్క్ షాప్స్ ను ప్రత్యేకంగా నిర్వహించుకునేందుకు అవకాశం కలిగిందని కళాశాల ప్రిన్సిపల్ డా॥ జి. రాజ్ కుమార్ తెలిపారు. “ప్రతిబింబ్" పేరుతో నిర్వహించిన స్వాగత వేడుకలలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ క్రీడా పోటీలలోని విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, ఎం.సి.ఏ., విభాగ అధిపతి యస్. నాగమణి, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వాజ్‌పేయి శత జయంతిని పండుగలా నిర్వహించాలి

**ప్రతి గ్రామంలోనూ వాజ్‌పేయికి ఘన నివాళులు అర్పించండి**
**బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పిలుపు**



**ఖమ్మం, మహా:** భారత మాజీ ప్రధాని, భారత రత్న అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాలను ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పండుగ వాతా వరణంలో ఘనంగా నిర్వహించు కోవాలని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. డిసెంబర్ 25న వాజ్‌పేయి 100వ జయంతిని పురస్కరించుకుని జిల్లాలోని అన్ని మండల కేంద్రాలు, గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా నెల్లూరి కోటేశ్వరరావు ఒక ప్రకటన విడుదల చేస్తూ, దేశ రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయతకు మారుపేరుగా నిలిచిన మహానాయకుడు వాజ్‌పేయి అని కొనియాడారు. ఆయన జయంతిని 'సుపరిపాలన దినోత్సవం'గా జరుపుకోవడం మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి, దేశ ప్రగతికి వాజ్‌పేయి చేసిన కృషిని నేటి తరానికి తెలియజేసేలా ఈ వేడుకలు ఉండాలని ఆయన ఆకాంక్షించారు.జిల్లాలోని ప్రతి పోలింగ్ బూత్, శక్తి కేంద్రాల పరిధిలో వాజ్‌పేయి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించాలని, పార్టీ జెండాను ఆవిష్కరించాలని కార్యకర్తలను కోరారు. కేవలం ఉత్సవాలుగానే కాకుండా, వాజ్‌పేయి స్ఫూర్తితో పేదలకు పండ్లు, రొట్టెల పంపిణీ, రక్తదాన శిబిరాలు వంటి సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఆయన దిశానిర్దేశం చేశారు. వాజ్‌పేయి ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త పునరంకితం కావాలని, ఈ శత జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని నెల్లూరి కోటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

## మొక్కజొన్న పంటలను పరిశీలించిన అగ్రికల్చర్ ఏఓ



**కూసుమంచి , మహా:** కూసుమంచి మండలంలోని రావిచెట్టుతండ గ్రామంలో మొక్కజొన్న పంటను మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ మొక్కజొన్న లో కత్తెర పురుగు ఆశించినట్టు గమనించడం జరిగిందని తెలిపారు. ఈ కత్తెర పురుగు యొక్క మొదటి దశ లార్వాలు ఆకులోని పత్ర హరితాన్ని తినడం వల్ల ఆకులపై తెల్లటి పొర ఏర్పడుతుంది. రెండు మరియు మూడో దశ లార్వాలు ఆకుసుడులలో ఉండి రంధ్రాలు చేసుకుంటూ తినడం వల్ల విచ్చుకున్న ఆకుల్లో వరుసగా రంధ్రాలు ఏర్పడతాయి. ఎదిగిన లార్వాదశలో ఆకులను బయట నుండి లోపలి వైపుకు తినేస్తాయి. ఈ కత్తెరపురు యొక్క ఉధృతిని గమనించడానికి పంట వేసిన వారం రోజుల నుండి ఎకరానికి నాలుగు చొప్పున లింగాకర్షణ బుట్టలు అమర్చుకోవాలనీ సూచించారు.కత్తెర పురుగు నివారణకు స్పెనోసాడ్ 0.3 మిల్లీలీటర్లు లేదా ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి. పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే క్లోరంట్రానిలిప్రోల్ 0.3 మిల్లీలీటర్లు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి లేదా ఎకరానికి 10 కిలోల తవుడు రెండు కిలోల బెల్లం రెండు మూడు లీటర్ల నీరు కలిపి ఈ మిశ్రమాన్ని 24 గంటలు పులియబెట్టి, దీనికి 100 గ్రాములు తయోడికార్డ్ మందును కలిపి విషపు ఎర తయారు చేసుకోవాలి. ఈ విషపు ఎరను మొక్క సుడిలో ఉదయం లేదా సాయంత్రం వేసుకోవడం వల్ల ఎదిగిన లార్వాలను నియంత్రించవచ్చని తెలిపారు.అనంతరం ఎరువులు బుకింగ్ యాప్ గురించి , వరి నారుమడిలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ జానీబాబ మరియు రైతులు పాల్గొన్నారు.

## కోటి 52 లక్షల విలువైన గంజాయి స్వాదీనం



**దమ్మపేట ,మహా:** సినిమా పక్కీలో రాష్ట్ర సరిహద్దులు దాటిస్తున్న నిషేదిత గంజాయి స్మగ్లర్ల ఆటకట్టించారు. రాష్ట్ర సరిహద్దులు దాటించాలనే నిందితుల ప్రయత్నాన్ని తెలంగాణ పోలీసులు విఫలం చేశారు. ఒరిస్సా నుండి ఆంధ్రా లోని రాజమండ్రి వరకైతే తరలించ గలిగారు గానీ రాజమండ్రి నుండి తెలంగాణా ను దాటించ లేకపోయారు. దటీజ్ తెలంగాణ పోలీసు ..అనే చందంగా ఈ ఉదాంతం కళ్ళకు కట్టినట్లుగా......స్థానిక పోలీసు యస్సై .బి.సాయికిషోర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, అశ్వారావుపేట దమ్మపేట సరిహద్దుగా ఉన్న అచ్యుతాపురం క్రాస్ రోడ్ వద్ద బుధవారం వాహన తనిఖీలు చేస్తుండగా సత్తుపల్లి వైపు వెళ్తున్న టాటా మోటర్ గూడ్స్ కంటైనర్ అనుమానస్పదంగా కనిపించడంతో తనిఖీ లు చేపట్టాము. దీనికంటే ముందుగా ఎస్కార్ట్ లాగా వస్తున్న మారుతి సుజుకి ఎర్టిగా కారును తనిఖీ చేయడం జరిగింది. ఆ కారుకు నకిలీ నంబర్ ప్లేట్ ఉండటంతో అదుపులోకి తీసుకొని విచారణ చేయగా తీగలాగితే డొంకంతా కదిలిన చందంగా మొత్తం బండారం బట్టబయలైంది.

## లింగారం తండాలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలంలోని లింగారంతండా గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ బానోతు పుష్ప రవి ఆధ్వర్యంలో బుధవారం గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టారు. సోమవారం ప్రమాణస్వీకారం చేసిన సర్పంచ్ గ్రామంలో పారిశుధ్య పనుల్లో భాగంగా గ్రామ శివారు గన్యాతండా వరకు రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలను, రోడ్డు సైడ్ పారిశుధ్య పనులను చేపట్టారు. డోజర్, కూలీలతో అన్ని వీధులను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుగులోత్ వేణు, వార్డు సభ్యులు కిషన్, బాలాజీ, భారత్ కుమార్, మోహన్, నాయకులు లచ్చు, మత్రు, శ్రీను, శంకర్, శ్రీకాంత్, వెంకటేష్, పాపారావు, వీరన్న, పంచాయితీ గుమస్తాలు వీరన్న, నాగేశ్వరావు పాల్గొన్నారు.



# తనికెళ్ల గిరిజన గురుకులంలో డిప్యూటీ సీఎం తనిఖీ

- విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన ఉప ముఖ్యమంత్రి
- అగరవత్తుల మార్కెటింగ్‌పై కలెక్టర్‌కు ఆదేశం
- ప్రజా పాలనలో విద్య, వైద్యానికి పెద్దపీట
- గురుకుల సందర్శనలో భట్టి విక్రమార్క









**ఖమ్మం బ్యూరో, మహా:** రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో ప్రమాణాలను మెరుగుపరచడమే కాకుండా, విద్యార్థులకు నాణ్యమైన వసతులు కల్పించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ముఖ్యంగా గిరిజన విద్యార్థుల సంక్షేమం కోసం డైట్ చార్జీలను 40 శాతం పెంచడంతో పాటు ప్రత్యేక మెనూను అమలు చేస్తోంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు బుధవారం ఖమ్మం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశం ముగించుకొని మధిర నియోజకవర్గ పర్యటనకు బయలుదేరారు. మార్గమధ్యలో ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా కొనిజర్ల మండలం తనికెళ్లలోని తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల డిగ్రీ కళాశాల వద్ద ఆయన కాన్వాయ్ అకస్మాత్తుగా ఆగింది. నేరుగా వసతి గృహంలోకి వెళ్లిన ఉప ముఖ్యమంత్రి తొలుత భవన సముదాయాన్ని, గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ప్రిన్సిపాల్, సిబ్బందితో మాట్లాడి కళాశాలలోని విద్యార్థుల సంఖ్య, మెనూ అమలు తీరు, భోజన సమయాల గురించి ఆరా తీశారు. గతంలో ఇక్కడ చదువుకున్న విద్యార్థినులు ఏయే రంగాల్లో స్థిరపడ్డారు, వారి కెరీర్ ట్రాకింగ్ చేస్తున్నారా లేదా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం డైనింగ్ హాల్‌కు చేరుకున్న ఉప ముఖ్యమంత్రి వంట పాత్రలను స్వయంగా తనిఖీ చేసి, ఆహార నాణ్యతను పరిశీలించారు. విద్యార్థినులతో కలిసి నేలపై కూర్చుని ఆయన భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో ముచ్చటిస్తూ వారు ఏ ప్రాంతాల నుండి వచ్చారు, బోధన ఎలా సాగుతోంది, ప్రతిరోజూ మెనూ ప్రకారం ఆహారం అందుతోందా లేదా అని ఆత్మీయంగా అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయాన్ని సందర్శించిన ఆయన, గ్రూప్ 1, గ్రూప్2 వంటి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్ అందుబాటులో ఉందో లేదో తనిఖీ చేశారు. విద్యార్థుల్లో పోటీ పరీక్షల పట్ల అవగాహన పెంచాలని సిబ్బందికి సూచించారు.ఈ పర్యటనలో విద్యార్థినులు దోమల నివారణ కోసం సువాసనలు వెదజల్లే అగరవత్తులను స్వయంగా తయారు చేయడాన్ని గమనించిన ఉప ముఖ్యమంత్రి వారి నైపుణ్యాన్ని అభినందించారు. ఈ అగరవత్తులకు సరైన బ్రాండింగ్ కల్పించి మార్కెట్‌లో విక్రయించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్‌ను ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీస్తూ హెల్త్ కార్డుల గురించి ప్రశ్నించగా, సంబంధిత హెల్త్ యాప్ వివరాలను ప్రిన్సిపాల్ ఆయనకు వివరించారు. విద్యార్థినులు స్వయంగా గీసిన పెయింటింగ్‌ను ఉప ముఖ్యమంత్రికి బహుకరించగా, ఆయన వారిని అభినందిస్తూ కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఎటువంటి హంగూ ఆర్భాటం లేకుండా డిప్యూటీ సీఎం నిర్వహించిన ఈ మెరుపు తనిఖీ స్థానికంగా విద్యా వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, గ్రామ సర్పంచి గడల కళావతి తదితరులు పాల్గొన్నారు





మహా పత్రిక
ANN తెలుగు

# అట్రాసిటీ కేసుల్లో బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు వీలైనంత త్వరగా న్యాయం అందించడం ప్రభుత్వ ప్రాధాన్యత అని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ స్పష్టం చేశారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు దర్యాప్తు పురోగతి బాధితులకు చెల్లించాల్సిన పరిహారం వంటి అంశాలను సమగ్రంగా సమీక్షించినట్లు తెలిపారు. పోలీస్ శాఖలో ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న 34 అండర్ ఇన్వెస్టిగేషన్ అట్రాసిటీ కేసులను వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలన్నారు. ప్రతి కేసును పారదర్శకంగా నిబంధనల ప్రకారం విచారించి తగిన చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులను ఆదేశించారు. అత్యాచారానికి గురైన మహిళలకు భరోసా కల్పించేందుకు భరోసా కేంద్రం ద్వారా అవసరమైన సహాయం మానసిక ధైర్యం అందేలా చూడాలని సూచించారు. అలాగే పాఠశాల స్థాయిలోనే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కుల ధ్రువీకరణ పత్రాలు అందించేందుకు యుడైస్ సమాచారం ఆధారంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలల వారీగా విద్యార్థుల సంఖ్య కుల ధ్రువీకరణ పత్రాల మంజూరు స్థితిగతులపై సమగ్ర నివేదికలు అందించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ యువత ఉపాధి అవకాశాలు పెంపొందించుకునేలా నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నామని వాటిపై క్షేత్రస్థాయిలో కమిటీల ద్వారా యువతకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ క్రమంలో జనవరి 18, 19 తేదీల్లో కమిటీ సభ్యులను హైదరాబాద్ శిక్షణ కేంద్రాలు, పాల్వంచలోని చరిత ఆర్గానిక్ ఫారం, పట్టుపురుగుల పరిశ్రమ, లోతువాగులోని సమీకృత వ్యవసాయం, మోరంపల్లి బంజర మోడల్ ఫామ్ హౌస్, మిట్టగూడెం చేపల పెంపకం యూనిట్‌లకు అధ్యయన సందర్శనకు తీసుకువెళ్లాలని అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో చట్టపరమైన అన్ని నిబంధనలను కఠినంగా అమలు చేస్తూ దర్యాప్తు వేగవంతంగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. బాధితుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, కేసుల విచారణలో ఎలాంటి అలసత్వం వహించబోమన్నారు. బాధితులు న్యాయం పొందే వరకు పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని, అవసరమైతే ప్రత్యేకంగా మానిటరింగ్ చేస్తామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శ్రీలత, సూపరెంటెంట్ హనుమంతరావు, సీనియర్ సహాయకులు ప్రసాద్, జిల్లా విజిలెన్స్ అండ్ మహా ఎడిటింగ్ కమిటీ సభ్యులు సామ్యా నాయక్, లకావత్ వెంకటేశ్వర్లు, లక్ష్మీబాయి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వీధిలైట్ల వితరణ చేసిన భాగం ఫౌండేషన్



**బోనకల్,మహా:** భాగం సేవా ఫౌండేషన్ నిర్వాహకులు, ఎన్ఆర్ఐ భాగం రాకేష్ తమ సేవా కార్యక్రమాలలో భాగంగా 15 వేల రూపాయల విలువ చేసే వీధిలైట్లను బుధవారం గోవిందాపురం ఏ గ్రామపంచాయతీ సర్పంచ్ ఇసరం కరుణ కి వితరణగా అందజేశారు. మరో 10 వేల రూపాయల విలువ చేసే వీధిలైట్లను గ్రామంలోని ఆంజనేయ స్వామి, రామాలయ దేవాలయాలలో అమర్చేందుకు వితరణగా ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో నూతన సర్పంచ్, పాలకవర్గ సభ్యులకు తమ సహకారం ఉంటుందన్నారు. మారుమూల ప్రాంతమైన గోవిందాపురం (ఏ) గ్రామ బాహ్య, అంతర్గత రోడ్ల నిర్మాణానికి కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి అభివృద్ధి దిశగా నడిపించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో బోనకల్, ఆళ్లపాడు పంచాయతీలకు తమ సేవా ఫౌండేషన్ తరపున వీధిలైట్లను వితరణగా ఇచ్చిన సందర్భాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, గ్రామ పెద్దలు భాగం రాధాకృష్ణ, భాగం రాజేష్, కావూరి వెంకటరావు, భాగం శ్రీనివాసరావు, భాగం పాపారావు, కావూరి జనార్ధన రావు, కావూరి శంకర్రావు,ఇసరం గోపి, బొడ్డబోయిన సతీష్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పాయం నివాళి



**బూర్గంపహాడ్ మహా:** బూర్గంపహాడ్ సర్పంచ్ మందా నాగరాజు తండ్రి వెంకటి అనారోగ్యంతో మృతి చెందారు బుధవారం ఏం ఎల్ ఏ పాయం వెంకటేశ్వర్లు బూర్గంపహాడ్ గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి అయన పార్ధివా దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అయన వెంట మాజీ సొసైటీ డైరెక్టర్ పోతిరెడ్డి తదితరులు ఉన్నారు

# వినియోగదారుల హక్కులను కాపాడాలి



**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** వినియోగదారుల హక్కులను కాపాడాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అన్నారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. వినియోగదారులు రాయితీలు, ఉచిత ప్రకటనలను ఆన్లైన్లో చూసి మోసపోవద్దు అన్నారు. ఇలాంటి మోసాలను హ్యాకర్లు గుర్తించి దోచేస్తారని, పాస్వర్డ్లను సులువుగా పెట్టుకోవద్దని, ఓటీపీలను ఇతరులతో పంచుకోవద్దన్నారు. కొనుగోలు చేసిన వస్తువు తయారీ, చిరునామా, గడువు తేదీ కస్టమర్ కేర్ నెంబర్ ను సరి చూసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు రసీదు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. డిజిటల్ పేమెంట్లు, క్యూఆర్ కోడ్ మొబైల్ యాప్ ద్వారా చెల్లింపులు వినియోగదారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులు విత్తనాలు, మందులు కొనేటప్పుడు బోగస్ కంపెనీల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మోసానికి గురైతే వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేసి తమకు జరిగిన నష్టాన్ని తిరిగి పొందవచ్చు అని తెలిపారు. వినియోగదారులు తూకాలలో మోసపోవద్దని వస్తువు కొనుగోలులో పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, పౌరసరపరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, వాలంటరీ ఆర్గనైజర్స్ జూలూరి రఘు రామాచారి, తెలంగాణ కన్జ్యూమర్ సెయింట్ ఇన్ఫర్మేషన్ రైడ్స్ అవేర్నెస్ ఫోరం గుగులోతు బాలు, కన్జ్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ సభ్యులు మహమ్మద్ రియాజ్, ఎల్పిజి డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ సభ్యులు శివ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# మర్రి దంపతులకు రేగా సన్మానం

**అశ్వాపురం,మహా:** మండల పరిధి లోని ఓ ఫంక్షన్ హాల్ లో బుధవారం నిర్వహించిన భారస విజయోత్సవ సమీక్ష సమావేశంలో మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు మొండికుంట సర్పంచ్ మర్రి సంధ్య మల్లారెడ్డి దంపతులనుఘనంగా సన్మానించారు. మొండికుంట పంచాయతీ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఈ సందర్భంగా రేగా వారికి సూచించారు.



# ఘనంగా బిఆర్ఎస్ విజయోత్సవ సభ





**తల్లాడ, మహా:** బాలపేట మాజీ సర్పంచ్,మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ప్రధాన అనుచరుడు కోసూరి వెంకట నరసింహారావు నేతృత్వంలో బుధవారం బాలపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ విజయోత్సవ సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం బాలపేట గ్రామ సర్పంచ్ గా కోసూరి ధనలక్ష్మి ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన సందర్భంగా ఆ గ్రామ బిఆర్ఎస్ శ్రేణులు విజయోత్సవ ర్యాలీ, అనంతరం సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సండ్ర వెంకట వీరయ్య హాజరై ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన సర్పంచ్ ధనలక్ష్మిని శాలువ కప్పి,పూలమాలలు అందించి ఘనంగా సన్మానించి, సత్కరించారు. అనంతరం ఉప సర్పంచ్ అమరయ్యను మరియు పాలకవర్గాన్ని సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లాడ మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల నాయకులు దొడ్డ శ్రీనివాసరావు కోరిన మేరకు ఈ గ్రామాన్ని ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అనేక అభివృద్ధి,సంక్షేమ రంగాలలో కెసిఆర్ ఆశీస్సులతో జిల్లాలోనే ముందు వరుసలో ఉంచాము.ఈ గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడపాలన్న ఆకాంక్ష, ఆలోచన నాలో ఎప్పుడూ ఉంటూనే ఉంటుంది.మీరూ మీ పాలకవర్గమంతా ఒకరికొకరు సహకారంతో, సమన్వయంతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకునేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన నూతన పాలకవర్గాన్ని కోరారు.మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సభ,విజయోత్సవ ర్యాలీ కోలాట నృత్యాలతో,డప్పు వాయిద్యాలతో,డిజె సాంగ్స్ తో గ్రామం మార్మోగేలా కొనసాగింది.ఈ కార్యక్రమాన్ని సూత్రప్రాయంగా నడిపించిన దొడ్డ శ్రీనివాసరావును ఈ సందర్భంగా సండ్ర అభినందించారు.

## తల్లాడ పట్టణ ప్రజలకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ పెరిక. నాగేశ్వర రావు

**తల్లాడ, డిసెంబర్, 24(మహా):** తల్లాడ పట్టణ ప్రజలందరికి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయి) ఈ సందర్భంగా సర్పంచ్ చిన్నబ్బాయి మాట్లాడుతూ ప్రేమ కరుణ ద్వారా ప్రపంచ మానవాళిలో ఆనందం నింపిన ఏసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శప్రాయం ఏసుక్రీస్తు జన్మదినమైన క్రిస్టమస్ పర్వదినాన్ని తల్లాడ ప్రజలంతా సుఖసంతోషాలతో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ క్రిస్టమస్ పండుగ మీ ఇంట్లో ప్రేమ ఆప్యాయతలు సుఖ సంతోషాలను నింపాలని ఆకాంక్షిస్తూ ప్రతి ఒక్కరికి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు.



## ప్రతీ ఒక్కరూ దైవ మార్గం ను అనుసరించాలి

**నేలకొండపల్లి, మహా:** ప్రతీ ఒక్కరూ దైవ మార్గం ను అనుసరించాలని మంగాపురతండా సర్పంచ్ ధీరావత్ అశోక రాణి సూచించారు. స్థానిక చర్చిలో బుధవారం జరిగిన ముందస్తు క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని రూ.30 వేల ఆర్ధిక సహాయం ను అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అశోక రాణి మాట్లాడారు... లోకరక్షకుడు ఏసుక్రీస్తు పుట్టిన రోజు వేడుకలను ఆనందోత్సహాలతో నిర్వహించుకోవాలని సూచించారు. గ్రామంలో ప్రజలు పాడి పంటలతో సుఖ, సంతోషాలతో జీవించేలా ప్రార్ధనలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహాకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, మార్కెట్ కమిటి డైరెక్టర్ సీత్యానాయక్, సోసైటీ మాజీ చైర్మన్ ధీరావత్ బాలాజీ, భూక్యా గోబ్రియా, రమణ, నాగరాజు, గణేష్, బుడక, హరి సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



# మీకు కష్టం వస్తే మీ ముందు ఉంటా

**బీ ఆర్ ఎస్ కార్యకర్తలు ఎవరికి భయపడాల్సిన అవసరం లేదు**
**నా కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తే ఏ విధంగా సమాధానం చెప్పాలో నా దగ్గర చాలా సూత్రాలు ఉన్నావ్**
**ఉడుత ఊపులకు తాటాకు చప్పల్లకు ఎవరు భయపడకండి**
**కార్యకర్తలారా మీ బాధ్యత నాది**
**బీ ఆర్ ఎస్ క్యాడర్ కి మాజీ ఎమ్మెల్యే రేగా భరోసా**

**అశ్వాపురం,మహా:** మీకు కష్టం వస్తే ఒక్క ఫోన్ కొట్టండి మీ ముందు ఉంటా అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆ పార్టీ కార్యకర్తలకు ధైర్యం నూరిపోశారు. అశ్వాపురం మండలంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఆ పార్టీ బలపరిచిన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరై రేగా మాట్లాడారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ఎవరికి భయపడాల్సిన అవసరం లేదు అని ధైర్యం నూరి పోశారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను ఎవరు ఇబ్బందులకు గురిచేసిన ఎవరికి ఏ విధంగా సమాధానం చెప్పాలో నా దగ్గర చాలా సూత్రాలు ఉన్నాయి అని అధికార పార్టీ కి వార్నింగ్ ఇచ్చారు. ఉడుత ఊపులకు, తాటాకు చప్పల్లకు ఎవరు భయపడకండి... కార్యకర్తలారా మీ బాధ్యత నాది అని భరోసా నిచ్చారు. దీనితో బీ ఆర్ ఎస్ కార్యకర్తల్లో ఉత్సాహం రెట్టింపు అయింది.



# 40 ఏండ్ల పోరాట ఉద్యమ శిఖరం కామ్రేడ్ ఆజాద్

**పినపాక,..మహా:** 31 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో ఎన్నో అవరోధాలు ఎదుర్కొంటూ ఎంతోమందికి సహాయంగా నిలుస్తూ బడుగు బలహీన వర్గాలకు తోడుగా నడుస్తూ నిషేధిత మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అల్లూరి సీతారామరాజు జిల్లా డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ఆజాద్ ని తన స్వగృహంలో ముద్దుల గూడెం గ్రామంలో యువతరం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల వేణుగోపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. మారుతున్న రాజకీయాలు మారుతున్న పరిస్థితులలో బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచే ఆస్కారం లేకపోయింది మావోయిస్టు పార్టీకి కావున బడుగు బలహీన వర్గాల కోసం రాజ్యాంగబద్ధంగా పోరాటం చేయాలని రాజ్యాంగబద్ధంగా రాజ్యంలో ఉంటూ పీడిత బలుగు బలహీన వర్గాల కోసం పోరాటం లో తోడ్పడటానికి మద్దతు కోరడం జరిగింది. మారుతున్న రాజకీయ పరిస్థితులను రాజకీయాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు హాన్నితంగా ఉంటూ ప్రజల కష్టాలను తగ్గించుకుంటూ ఎల్లప్పుడూ ప్రజల్లో ఉంటూ ముందుకెళ్తే రాజకీయంగా లబ్ధి పొందుతారని కామ్రేడ్ ఆజాద్ తెలిపారు. సమాజంలో ముఖ్యమైన పాత్ర ప్రజలదేనని ప్రజల తీర్పే తుది తీర్పు అని, అహర్నిశలు బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పోరాటం చేస్తానని అలాగే భారతదేశంలో జరుగుతున్న మరియు వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న బడుగు బలహీన బలహీన వర్గాలపై దాడులను యువత రాజకీయాల్లోకి వచ్చి రాజకీయం చేస్తూ ప్రజల శ్రేయస్సు కోరుతూ రాజ్యాంగబద్ధమైన పోరాటం చేయాలని కామ్రేడ్ ఆజాద్ కోరారు. ప్రజలు చాలా ఇబ్బందుల్లో ఉన్నారని కనీస సదుపాయాలు సౌకర్యాలు లేకుండా బాధలు పడుతున్నారని పీడిత వర్గాలు పీడింపబడుతూనే ఉన్నాయని ఉన్నత వర్గాలు ఉన్నతంగానే ఉన్నాయని కావున మనదేశంలో మరియు రాష్ట్రంలో ఉన్నత రాజకీయాలు తీసుకురావాలని స్వయ లాభం కోసం కాకుండా ప్రజా లాభం కోసం ప్రజల కోసం నిరుపేద గిరిజన బడుగు బలహీన వర్గాల కోసం నిలబడాలని అలా నిలబడిన వాడే ప్రజా నాయకుడని కామ్రేడ్ ఆజాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కామ్రేడ్ ఆజాద్ కామ్రేడ్ సుజాత మరియు యువతరం పార్టీ రాష్ట్ర నాయకులు గుజ్జుల





వేణుగోపాల్ రెడ్డి గుగులోత్ బాబు మరియు సాకేత్, నాగరాజు రమేష్ పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

# ఖమ్మం జిల్లాలో ఘోర విషాదం

## విద్యార్థి ప్రాణం తీసిన పెన్సిల్!.. నాయకన్‌గూడెంలో విషాద ఛాయలు

**కూసుమంచి, మహా:** ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలోని నాయకన్‌గూడెంలో బుధవారం నాడు అత్యంత హృదయవిదారక సంఘటన చోటుచేసుకుంది. అప్పటివరకు తోటి విద్యార్థులతో కలిసి ఆటపాటలతో గడిపిన ఆ చిన్నారి, తాను రాసుకునేందుకు తెచ్చుకున్న పెన్సిల్ కారణంగానే ప్రాణాలు కోల్పోవడంతో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. తల్లిదండ్రుల రోదనలు మిన్నంటగా, ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.వివరాల్లోకి వెళ్తే.. నాయకన్‌గూడెంలోని ఒక ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి, బుధవారం ఉదయం ఎప్పటిలాగే ఉత్సాహంగా బడికి వెళ్లాడు. తరగతి గదిలో పాఠాలు వింటూ, రాసుకునే క్రమంలో తను తెచ్చుకున్న పెన్సిల్ ప్రమాదవశాత్తు ఆ విద్యార్థి ప్రాణాలను హరించింది. పెన్సిల్ గొంతులో ఇరుక్కుపోవడం వల్లో లేదా అనుకోకుండా గుచ్చుకోవడం వల్లో ఈ దారుణం జరిగినట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన వెంటనే గమనించిన పాఠశాల సిబ్బంది మరియు తోటి వారు ఆందోళనకు గురయ్యారు.ఘటన జరిగిన వెంటనే చిన్నారిని ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసినప్పటికీ, ఫలితం లేకుండా పోయింది. అప్పటికే ఆ విద్యార్థి ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు నిర్ధారించారు. కళ్ళముందే ఆడుకుంటూ తిరిగే బిడ్డ విగతజీవిగా మారడంతో తల్లిదండ్రులు తట్టుకోలేక కుప్పకూలిపోయారు. ఒక చిన్న పెన్సిల్ పసివాడి ప్రాణాన్ని బలిగొంటుందని తాము కలలో కూడా ఊహించలేదని గ్రామస్తులు కన్నీరుమున్నీరవుతున్నారు.ఈ ఘటన సమాచారం అందిన వెంటనే స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని



వివరాలు సేకరించారు. పాఠశాల యాజమాన్యం మరియు ప్రత్యక్ష సాక్షుల ద్వారా అసలు ఏమి జరిగిందనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. అల్లారుముద్దుగా పెంచుకున్న బిడ్డ పాఠశాలకు వెళ్లి శవమై తిరిగిరావడంతో ఆ కుటుంబంలో తీరని శోకం మిగిలింది. ఈ విషాదకర ఘటనతో విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొంది. చిన్నపిల్లల విషయంలో పాఠశాలల్లో, ఇళ్ల వద్ద ఎంతటి జాగ్రత్తలు తీసుకోవాలో ఈ ఘటన మరొకసారి గుర్తు చేస్తోంది.

# కట్టుకున్న భార్యపై భర్త కత్తితో దాడి

**బూర్గంపాడు(భద్రాచలం),మహా:** కట్టుకున్న భార్యపై విచక్షణ రహితంగా భర్త దాడి చేసిన సంఘటన బుధవారం భద్రాచలం పట్టణంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... భద్రాచలం పట్టణంలోని పాత మార్కెట్ ప్రాంతంలో సోడి లక్ష్మి అనే మహిళపై భర్త కత్తితో విచక్షణ రహితంగా దాడి చేశాడు. కాగా ఆమెను స్థానికులు 108 అంబులెన్స్ లో ఏరియా ఆసుపత్రికి తరలించారు. కత్తితో దాడి చేయడం వలన ఆ మహిళకు తీవ్రంగా గాయపడటంతో వైద్యులు శస్త్ర చికిత్స చేయనున్నట్లు సమాచారం. వరుస సంఘటనలతో భద్రాచలం వాసులు భయాందోళనకు గురవుతున్నారు.



# వామనావతారంలో శ్రీ సీతారామచంద్రస్వామి

**బూర్గంపాడు(భద్రాచలం)మహా:** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి బుధవారం వామనా వతారంలో భక్తులకు దర్శన మిచ్చారు. అధ్యయనోత్సవాలలో భాగంగా వామనావ తారంలో దర్శనమిచ్చిన స్వామి వారిని దర్శించుకోవటానికి భక్తులు తండోప తండాలుగా తరలివచ్చారు. వామనావతారంలో అలంకరింపజేసిన స్వామి వారిని తొలుత ఆలయ ప్రాంగణంలోని బేడామండపానికి తీసుకొచ్చారు. అక్కడ స్వామి వారిని ఆశీనులను చేసి వేద పండితులు నాళాయార్ దివ్యప్రబంధాలు చదివారు. దారి పొడవునా భక్తులు స్వామి వారికి పూజలు చేసి మంగళహారతులు ఇచ్చారు.



# కాంగ్రెస్‌లో ఉంటూనే ద్రోహం..

**మణుగూరు, మహా:** మణుగూరు మండలం సమితి సింగారం గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీలోనే ఉండి కొందరు నేతలు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డారని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు తీవ్రంగా మండిపడ్డారు. ఇది వేరే పార్టీల చర్య కాదని, కాంగ్రెస్‌లో ఉండే పార్టీని ఓడించాలనే ఉద్దేశంతో చేసిన దుర్మార్గపు ప్రయత్నమని ఆయన ఆరోపించారు. బుధవారం జడ్పీ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధుల అభినందన సభలో ఆయన మాట్లాడారు.సమితి సింగారం పంచాయతీలో జరిగిన క్రాస్ ఓటింగ్ కారణంగానే కొన్ని వార్డుల్లో బీఆర్ఎస్ పార్టీ గెలిచిందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. క్రాస్ ఓటింగ్ లేకపోతే ఆ ప్రాంతంలో బీఆర్ఎస్‌కు అసలు ఆధారం కూడా ఉండదన్నారు. కాంగ్రెస్‌లోనే ఉండి కొందరు నేతలు పార్టీకి వెన్నుపోటు పొడిచారని విమర్శించారు.ఎన్నికల్లో ఓడిపోయిన అభ్యర్థులకు వచ్చిన ఓట్లు కూడా కాంగ్రెస్ పార్టీ ఓట్లేనని పేర్కొన్నారు. కేవలం కాంగ్రెస్ జెండా కప్పుకోవడం వల్లే ఆ అభ్యర్థులకు ఓట్లు పడ్డాయని, అవన్నీ తమ పార్టీకి చెందినవేనని స్పష్టం చేశారు.ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని, తనను బదనం చేయాలనే ఉద్దేశంతో కొందరు పథకం వేసారని ఎమ్మెల్యే ఆరోపించారు. అంతేకాకుండా సీపీఐ నేతలను కూడా బెదిరించిన ఘటనలు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. బెదిరింపులకు భయపడే పరిస్థితిలో తాము లేమని, అవసరమైతే తగిన విధంగా స్పందిస్తామని హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీలో ఉంటూనే కోవర్టులుగా పనిచేసిన వారి పూర్తి వివరాలు తన వద్ద ఉన్నాయని తెలిపారు. ఎవరు నటించారో, ఎన్నికల్లో ఎవరికి మద్దతు ఇచ్చారో అన్నీ తన దృష్టిలో ఉన్నాయని, సమయం వచ్చినప్పుడు వాటిని బహిర్గతం చేస్తామని చెప్పారు. పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.



# తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ ప్రజలకు క్రిస్టమస్ శుభాకాంక్షలు

## తల్లాడ ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి ...

**తల్లాడ, డిసెంబర్, 24 (మహా):** తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ ప్రజలకు, మండల క్రిస్టియన్ సోదరీ, సోదరీమణులకు తల్లాడ ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి గారు క్రిస్టమస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ క్రిస్టమస్ మీ జీవితాలలో వెలుగులు నింపాలని,కుటుంబ సభ్యులంతా సంతోష వాతావరణంలో జరుపుకోవాలని.సర్వ మానవాళి కోసం యేసుక్రీస్తు పరలోకము నుండి భూలోకానికి మునుజావతారునిగా ఉద్భవించిన రోజు కావున ప్రజలంతా భక్తిశ్రద్ధలతో ఆ లోక రక్షకుని కొనియాడి ప్రభు దీవెనకు పాత్రులు కావాలని అన్నారు.ఈ పర్వదినం ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యులంతా సంతోష వాతావరణంలో ప్రత్యేక పూజలు నిర్వహించాలని, ప్రతి ఒక్కరికి మరియొక్క సారి క్రిస్టమస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు ఈ సందర్భంగా తెలియజేశారు.

